RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 33 పేజీలు: 08 శుక్రవారం 18 జులై 2025



## రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

ప్రజా గొంతుక డెస్క్ రాయలసీమ కరవును తాను దగ్గర నుంచి చూశానని, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఆయన విమర్శించారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చిన సంతృప్తిని ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. త్వరలోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయనున్నట్టు ఈ సందర్భంగా ప్రకటించారు.




## ప్లాస్టిక్ కు గుడ్ బై...

ప్రజా గొంతుక డెస్క్ ప్లాస్టిక్ దూరం పెడితే.. అనారోగ్యాలను దూరం పెట్టినట్టే అని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 340 హోటల్ 40 చొప్పున 34 వేల గ్లాస్ అందజేసినట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.




## విలన్ల అరెస్ట్ ఖాయం

ప్రజా గొంతుక డెస్క్ చిట్‌చాట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతోందన్నరేవంత్ రెడ్డి విలన్లు క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారంటూ హింట్ ఇచ్చారు.గత ప్రభుత్వ అవినీతి పైన విచారణ సాగుతోందని చెప్పిన రేవంత్.. విలన్లు క్లైమాక్స్ లో అరెస్ట్ అవుతారంటూ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. ఉన్న కేసుల పై హడావుడి చేయటం లేదన్నారు.

## ప్రతీ పేదోడికి ఇళ్లు మంజూరు

ప్రజా గొంతుక డెస్క్ పార్టీలు చూడకుండా ప్రతీ పేదోడికి ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఎక్కడా రాజీ పడకుండా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం బెల్టు షాపులు పెట్టిస్తే.. తాము వచ్చాక రేషన్ షాపులు పెట్టిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 5.20 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని వెల్లడించారు. రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసా చెల్లించి రైతులను ఆదుకున్నామని అన్నారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల్లో భరోసా కల్పించినట్లు తెలిపారు. మరో నాలుగైదు నెలల్లో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కీలక ప్రకటన చేశారు.



## ఇంజనీరింగ్ బీ- కేటగిరీ సీట్ల కేటాయింపు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో బీ-కేటగిరీ ప్రవేశాలకు సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యా మండలి గురువారం అడ్మిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈ ప్రవేశ ప్రక్రియను చేపడుతున్నట్లు మండలి తెలిపింది. పూర్తి వివరాలను టీజీ సీహెచ్ఈ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచారు.



## కన్నడ హీరోయిన్‌కు ఏడాది జైలు శిక్ష

ప్రజా గొంతుక డెస్క్ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యా రావుకు ఏడాదిపాటు జైలు శిక్ష విధిస్తూ అడ్వైజరీ బోర్డ్ ఉత్తర్వులు జారీచేసింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ చట్టం (సీవోఎఫ్ఈపీవోఎస్ఏ) కింద అడ్వైజరీ బోర్డు ఈ ఉత్తర్వులను జారీచేసింది.

## రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు అనుమతి ఇవ్వండి

ప్రజా గొంతుక డెస్క్ సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని... ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సీఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. రీజినల్ రింగు రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 18 జులై 2025

# మురికి కాల్వలో నీరు నిల్వ

## పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు

## కోర్టుకి వెళ్ళే దారిలో ఉన్న మురికి కాల్వ



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 17నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరు లో కోర్టుకి వెళ్ళే దారిలో మరియు రిజిస్ట్రేషన్ కార్యాలయం వెళ్ళే దారిలో గ్రామ పంచాయతీ మురికి కాల్వలో మురికినీరు ఆగి దోమలు ప్రజల ఆరోగ్యాల కు ఇబ్బంది అయి జ్వరాలు వస్తున్న విషయం తెలిసి కూడా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు అని వాపోతున్నారు

# కారంచేడు దళిత మృతవీరులకు నివాళులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కారంచేడు దళిత ప్రతిఘటన ఉద్యమం అనేక సామాజిక ఉద్యమాలకు పునాదులు వేసింది సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీబోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో కారంచేడు దళిత మృతవీరుల 40వ వర్ధంతి సందర్భంగా వారికి జోహార్లు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ 1985 జులై 17న అగ్రకుల కమ్మ కుల దురాహంకారులు దారుణ మారణకాండ సృష్టించి దళితులను వేటాడి వేటాడి నరికి చంపిన రోజు భారతదేశ చరిత్రలో చీకటి రోజు ఒక మాయని మచ్చగా నిలిచిపోయింది ఈ దేశంలో మూడు వేల సంవత్సరాల నుండి అణచివేత గురవుతున్న దళితులు ప్రశ్నించడం నేరంగా మారిపోయింది ఇక్కడ పక్షులు పశువులు రాళ్లు చెట్లు పుట్టలు విష సర్పాలు పూజించబడుతున్న ఈ దేశంలో కుక్కల కంటే హీనంగా మనిషిని చూసే తత్వం ఇండియాలోనే ఉంది ప్రపంచంలోనే భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని చెబుతున్నదంతా పచ్చి బూటకం ఇక్కడ కోర్టు న్యాయం చట్టాలు అన్ని కూడా కుల వర్గ పక్షపాతంతో కూడుకొని ఉన్నవి అగ్రకుల పెత్తందారులకు రక్షణగా నిలుస్తున్నాయి సామాన్య మానవులకు అండగా నిలబడలేవని చరిత్ర పదేపదే రుజువు చేస్తుంది కుల వ్యవస్థకు పునాదిగా ఉన్న హిందూ మతం, ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం కుల వ్యవస్థను మరింత పటిష్ట పరిచే దుర్మార్గ చర్యలకు దిగుతుంది అనేక రంగాలలో భావజాల వ్యాప్తిని విస్తృతంగా చేస్తూ చాప కింద నీరు లాగా ప్రచారం చేస్తుంది 78 సంవత్సరాల తర్వాత కూడా దేశంలో నేటికీ అన్ని రంగాలలో కుల వివక్షత అంటరానితనం అనేక రూపాల్లో కొనసాగుతుంది అమలవుతుంది దళిత మహిళలను ఊరు ఉమ్మడి ఆస్తిగా చేసిన దుర్మార్గమైన కాలం నుండి నేటికీ జోగిని మాతంగి పేరుతో దురాచారం కొనసాగుతూనే ఉంది దళిత మహిళలపై అత్యాచారాలు హత్యలు ఎదేచ్ఛగా జరిగిపోతున్నాయి ముఖ్యంగా కారంచెడు దళిత ప్రతిఘటన ఉద్యమం ప్రభావంతో అనేక దళిత సామాజిక ఉద్యమాలు ముందుకు వచ్చాయి ఆ ప్రభావంతోనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ తో పాటు అనేక చట్టాలు ఉనికి లోకి వచ్చినప్పటికీ అమలు చేయటంలో పాలకవర్గాలు నిర్లక్ష్యం చిత్తశుద్ధి లేకపోవడం అమలకు నోచుకోవడం లేదు బిజెపి 11 సంవత్సరాల నుండి దేశాన్ని పాలిస్తూ సకల రంగాలను ప్రైవేటు కరణ చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పాలన కొనసాగిస్తూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుంది ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రతిదీ మతం పేరు చెప్పుకుంటూ పాలన కొనసాగిస్తూ నెట్టుకొస్తుంది ముఖ్యంగా రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన అనేక చట్టాలను విస్మరించి ఆపరేషన్ కగార్ పేరుతో జంతువులను వేటాడినట్లు మనుషుల్ని వేటాడి హత్యలు చేస్తుందని దానికి ఎన్కౌంటర్ అని ముద్దు పేరు పెడుతుంది ఆ ప్రాంతాల్లో ఆదివాసుల జీవితం తీవ్ర ప్రమాదంలో పడింది అడవిలో లభ్యమవుతున్న రకరకాల ఖనిజ సంపదను తమ అనుకూల కార్పొరేట్ శక్తుల కంపెనీలకు కట్ట పెట్టేందుకే ఆపరేషన్ కగారికి పూనుకున్నది తప్ప దేశ ప్రయోజనాలు గాని ప్రజల ప్రయోజనాలు కానీ ఏ మాత్రం లేవు కారంచేడు లక్షింపేట చుండూరు, దళిత వీరులను స్మరించుకుంటూ ఐక్యంగా తమ హక్కులు సాధించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మంద యేసు నాగరాజ్ గోపి రాజు నాగయ్య, శ్రీను లాజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం నాంపల్లి మండల మహిళా అధ్యక్షురాలి గా బిరుదొజు యాదమ్మ ,(ఉష)

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 17బీసీ సంక్షేమ సంఘం నాంపల్లి మండల మహిళా అధ్యక్షురాలి గా నాంపల్లి మండలానికి చెందిన బిరుదొజు యాదమ్మ ,(ఉష)ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా యాదమ్మ మాట్లాడుతూ నా పై నమ్మకం తో నన్ను నియమించిన అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కుందారం గణేష్ చారి,విక్రం, శ్యాం కురుమ, సిద్దాంతం శ్యామల, నాగరాజు,రాజేందర్, సుజాత,సంధ్య, మంజుల,శేఖరాచారి. మరియు శారద,మరమ్మ, పుష్ప,శైలజ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి వివేక్ వెంకట్ స్వామి



ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై 17//మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ,మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి వివేక్ వెంకట్ స్వామి అన్నారు. గురువారం నాడు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి కృష్ణ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయా మండలాలకు కు సంబంధించిన లబ్ధి దారులకు రేషన్ కార్డు లు,షాది ముభారక్,కళ్యాణ లక్ష్మి, సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని,అన్నిరంగాలలో మహిళలు రాణించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని తెలిపారు. పేదప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,ఆవుల రాజిరెడ్డి,మల్లేశం,ఆర్డీవో మహిపాల్,తహసీల్దార్ శ్రీనివాస్ ఇతర అధికారులు మహిళలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.



# రాత్రి సమయం కే జి బి వి లో ఆకస్మిక తనిఖీలు

## నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి...



నల్గొండ జిల్లా ప్రతినిధి: జులై:17 (ప్రజాగొంతుక న్యూస్)నల్లగొండ జిల్లా కేంద్రంలోని నిడమనూరు కేజీబీవీ విశ్వవిద్యాలయాలా తనిఖీలు... విద్యాలయంలో మాలిక వసతులు, వంటగది, డ్రైనేజీ, స్టోర్ రూమ్, విద్యాలయ ఆవరణ పరిశీలన...విద్యార్థులతో ముఖాముఖి విద్యార్థులు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు...ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించే విధంగా విద్యాలయ సిబ్బందికి ఆదేశాలు...విద్యార్థులకు నాణ్యమైన భోజనం,గుణాత్మక విద్యను అందించాలి...కాసేపు విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలిపిన విద్యార్థులకు చాక్లెట్లు బహుమానం గా ఇచ్చిన జిల్లా కలెక్టర్...ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నిడమనూరు తహసిల్దార్, ఎంపీడీవో ఎంఈఓ ఏఈ తదితరులు వారి వెంట ఉన్నారు...

# నూతనంగా డిప్యూటీ ఎమ్మార్వోకు సన్మానం

## టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ 17 07 2025మెదక్ జిల్లా వెల్దుర్తి వెల్దుర్తి మండల డిప్యూటీ తాసిల్దారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన టేక్మాల్ శ్రీనివాసును గురువారం వెల్దుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి మిఠాయి తినిపించి శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ప్రసాద్ రత్నకుమారి లు పాల్గొన్నారు అనంతరం భూభారతి లోరైతుల నుండి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు



# ఆయిల్ ఫామ్ పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు.

## చేర్యాల డివిజన్ వ్యవసాయ అధికారిని రాధిక.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక ప్రతినిధి::(ఏలూరు,బాలకృష్ణ) జులై:17:

సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామంలో చిలుకూరి అనిల్ రెడ్డి అను రైతుకి సంబంధించిన 22 ఎకరాల విస్తీర్ణం గల పొలంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ 2025-2026. ఈ కార్యక్రమంలో భాగంగా చేర్యాల డివిజన్ వ్యవసాయ అధికారిని రాధిక ఆయిల్ ఫామ్ మొక్కను నాటడం జరిగింది. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ 100 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందని, పంట కోత కూడా ప్రారంభం అయిందని అన్నారు. ఆయిల్ పామ్ పంటలు సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. అలాగే, ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుతో రైతులకు భరోసా ఉంటుందని, కోతుల బెడద కూడా ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఉద్యాన అధికారిణి కౌసల్య, ఎంపీడీవో రామ్మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రాజు, అఖిల్, కల్పన, అనూష, రాధిక, పంచాయతీ కార్యదర్శి జాదో మాధవ్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రాకేష్, రైతులు లింగారెడ్డి, డ్రిప్పు కంపెనీ అధికారి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన పైడిపల్లి కిషోర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబొనకల్ మండలం కలకోట గ్రామంలో ఎస్సీ కాలనీ నందు ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ గ్రామ సర్పంచ్ యంగల దయామని అమరయ్య మొదటిగా యంగల ఆనందరావు యంగల ప్రభాకర్ ఇళ్లకు శంకుస్థాపన చేసి గ్రామంలో ప్రతి ఒక్కరికి అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ఇస్తుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు డి ఎహె యఫ్ సి ఎస్ సెక్రటరీ యంగల రవికుమార్(మీసేవ) గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యంగల కృష్ణారావు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ సారే కావాలంటున్నారు

## వజ్జపెల్లి రాజు బిఆర్ఎస్ పార్టీ

## జమ్మికుంట మండల సీనియర్ నాయకుడు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట/ ప్రతినిధి/ రాజు యాదవ్ జమ్మికుంట బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వజ్జపెల్లి రాజు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కునేందుకు పార్టీ కార్యకర్తలు అందరం సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తపరిచారు తదనంతరం పార్టీ గ్రామ మండలనాయకులతోరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థలన్నీ ఎన్నికలు ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు మున్సిపాలిటీలు ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ప్రజలందరూ పార్టీ శ్రేణులు అందరూ ఎన్నికలను ఎదుర్కొనే అందుకు సిద్ధంగా ఉన్నారు మళ్లీ తెలంగాణలో కెసిఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు రైతు మరణాలపై గతంలో ఇచ్చే రూపాయలు ఐదు లక్షల బీమాను నేడు నిలిపివేయడాన్ని తప్పు పట్టాడు అధికారులు ప్రజల పక్షంగా పనిచేయాలని అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా నిజాయితీగా వ్యవహరించాలని తను కోరాడు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## శివాలయంలో శ్రావణమాస పూజలు ప్రారంభం

### -పూజలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జులై 17,పటాన్‌చెరు జీహెచ్ఎంసీ డివిజన్‌లోని బండ్లగూడలోని నేతాజీ నగర్ శివాలయంలో బీహార్ రాష్ట్రానికి చెందిన సంగం సభ్యులు ప్రతీ ఏడాది శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, అన్నదానాన్ని ఏర్పాటు చేస్తుంటారు, ఆషాఢమాసం ముగిసే వేళ, శ్రావణమాసం ప్రారంభానికి 15 రోజులు ముందే ఈ పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం సాంప్రదాయంగా కొనసాగుతుంది. ఇందులో ప్రతి సంవత్సరం బీహార్ రాష్ట్రానికి చెందిన మహిళలు, యువకులు, వయోజనులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ మన పటాన్‌చెరు ప్రాంతం అన్ని రాష్ట్రాల ప్రజల ఆచారాలను గౌరవించి, వారి ఆచారాలను స్వీకరిస్తూ ఉన్నతమైన విలువలను నిలబెడుతోంది అని అన్నారు.

## జలమండలి నిధులకు కృషిచేసిన కార్పొరేటర్,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జులై 17,గత ఎన్నో సంవత్సరాలుగా మరియు గత ప్రభుత్వంలో ఉన్న సమస్య నేటితో పూర్తిగా ముగిసింది అని స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్.రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో ఉన్న రోడ్ నంబర్ 3,4 లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ను పరిష్కరించడానికి సుమారు 21.00 లక్షలతో జలమండలి విభాగ ద్వారా నిధులు మంజూరు చేసి ఈరోజు కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ .తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించి,మంగళహారతులతో పులవనలతో,చిత్రపటంతో ఘనస్వాగతం పలికి ప్రత్యేక హృదయపూర్వకంగా సత్కరించారు.వారితో జలమండలి మేనేజర్ లోకేష్,నాయక్,కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్,నరేంద్ర బాబు,ప్రభాకర్ రెడ్డి,రాములు,వెంకట్‌రావు,ప్రభాకర్‌రెడ్డి,శ్రీధర్,వెంకట్‌రావు,జిలానీ,రమేష్,ఉమాశంకర్,ప్రకాష్,శంకర్,అంజద్,రాజు,సత్యం,రమేష్,పెద్ద ఎత్తున మహిళామణులు,కాలనీ వాసులు తదితరులు.



## రైతులకు ఏర్పడ్డ యూరియా కొరతను నివారించాలి.ముసలి సతీష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఈ సీజన్లో పంట వేసి వర్షాల కోసం ఎదురు చూడాల్సిన రైతులు విత్తనాలు వేసి పైరు ఎదుగుదల కోసం యూరియా కట్టల కోసం ఎదురుచూస్తున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు.ఈ సందర్భంగా డివిజన్ నాయకులు కప్పల సూర్యకాంతంలి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ముసలి సతీష్ మాట్లాడుతూ యూరియా లేకపోవడంతో పంటలు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడుతుందని ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.రైతులు కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకొని యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతు అరాఫరా కాలాలతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేదని వారన్నారు పండించిన పంటకు ఒకపక్క గిట్టుబాటు ధర లేక ఒకపక్క పంట వేయడానికి మందులు లేక కనీసం యూరియా కూడా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెల్లవారుజామున లైన్ లో నిద్రాహారాలు మానేసి నిలబడాల్సిన పరిస్థితి యావత్తు ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్న యూరియా కోసం లైన్లో నిలబడటం అనేది ఇది చాలా దుర్మార్గమైన పరిస్థితి అని వారన్నారు తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో నెలకొని ఉన్న యూరియా సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతులందరికీ ప్రభుత్వమే యూరియా సరఫరా చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తా ఉన్నాం.లేనియెడల కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి.కోటక్క సుభద్ర.కప్పల సూర్యకాంతం.కోట నాగమణి.సాయం రాజమ్మ. శ్రీదేవి.సమ్మక్క.సునీత.హేమలత తదితరులు పాల్గొన్నారు.




## 100% ఫలితాలు సాధించిన వసతి గృహ వార్డెన్ లకు ఘన సత్కారం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మదిర డివిజన్ స్థాయి సమావేశం సందర్భంగా షెడ్యూల్ కులాల సహాయ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 2024-2025 సంవత్సరంలో ప్రభుత్వ వసతి గృహాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన షేక్ హసీనా 524 ఎస్ సి డి డి జి ఎహెచ మధిర. పి వేణు 508 మార్కులు వసతిగృహం వైరా వీరికి మొదటి బహుమతిగా 2,016/-రెండో బహుమతి కొత్త వెంకటేశ్వరరావు వ్యక్తిగతంగా వారి తండ్రి జ్ఞాపకం కొత్త ముత్తయ్య జ్ఞాపకార్థం 1016/-అందించినారు. వసతి గృహం లలో 100% రిజల్ట్ వచ్చినందుకు ఆయా హాస్టల్ వార్డెన్ లును సత్కరించినారు. ఈ సందర్భంగా కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ అవార్డు అందుకున్న కొత్త వెంకటేశ్వరరావు ను ఏ ఎస్ సి డి ఓ ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు సి ఎహెచ ధనలక్ష్మి ఎం నాగ శివ స్వప్న పి కృష్ణవేణి ఎస్ కె హుస్సేన్ జి వెంకటేశ్వర్లు ఎస్ కె జానీ బేగం వి మారతమ్మ ఎస్ కె సలీం కె శరత్ బాబు కె అంజిబాబు కె వెంకటేశ్వర్లు ఇ కృష్ణ%శీ%రాజు ఎస్ రాజేశ్వరరావు కె ప్రభాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చెన్నారావుపేట బీఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడికి సన్మానం.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 17 జులై 2025.చెన్నారావుపేట మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ ఆధ్వర్యంలో, వారి స్వగృహంలో, నూతనంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన, బాల్నే వెంకన్న ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాల్నే వెంకన్న మాట్లాడుతూ,నా పైన నమ్మకంతో మండల అధ్యక్షుడి గా అవకాశం ఇచ్చిన నర్సంపేట ముద్దుబిడ్డ,అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి, సహకరించిన మండల నాయకులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు,కార్యకర్తలకు,నాయకులకు,నన్ను అభిమానించే వాళ్లకి పేరు పేరునా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేథానికి కృషి చేస్తానని ,రానున్న స్థానిక ఎన్నికల్లో మన బీఆర్ఎస్ పార్టీ విజయం దిశగా అందరూ పనిచేయాలనీ,గ్రామ గ్రామన గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు .ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్,అమ్మ రాజేష్, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, మండల నాయకులు సాయిలు,బోడ రవి నాయక్,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన మద్యం రేట్లను తగ్గించాలి.కల్తీ సుభద్ర



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅధిక ధరలకు అమ్ముతున్న మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి.పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కల్తీ సుభద్రఆర్ గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు పెంచడం సిగ్గుచేటని పెంచిన మద్యం ధరలను తగ్గించి,కల్తీ మద్యాన్ని నివారించి,అధిక ధరలకు అమ్ముతున్న మద్య వ్యాపారులపై షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పెద్దగోని ఆదిలక్ష్మి,కల్తీ సుభద్ర, జిల్లా ఉపాధ్యక్షురాలు కల్తీ కోటమ్మ పిలుపునిచ్చారు.ఈరోజు భద్రాచలంలో జరిగిన భద్రాచలం డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ డివిజన్ నాయకులు కామ్రేడ్ కప్పల సూర్యకాంతం అధ్యక్షతన జరిగింది.ఈ సభలో వారు పాల్గొని ప్రసంగిస్తూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యాన్ని అమలులోకి తీసుకొస్తుంటే కుటుంబాలు చిత్రం అవుతుంటే స్త్రీలపై అగత్యాలు జరుగుతుంటే ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం చేస్తామని,రేట్లు తగ్గిస్తామని హామీలు ఇచ్చి నేడు మద్యం రేట్లను పెంచి కుటుంబాలు మొత్తం బజారును పడేవిధంగా చేస్తున్నాడని వారన్నారు.మరో పక్క బస్సు ఫ్రీ పథకంతో మహిళలని చిన్నచూపు చూసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని ఇది మంచి పద్ధతి కాదని వారన్నారు.గతంలో ఉన్న బస్సులను తగ్గించి బస్సు ఫ్రీ పథకం పెట్టి మహిళలని చిన్న చూపు చూసే విధంగా చూస్తున్నారని వారు అన్నారు. విద్యాసంస్థల దగ్గర,హాస్పిటల్స్ దగ్గర నిర్వహిస్తున్న మద్యం బెల్టు షాపులను తక్షణమే నిషేదించాలని అత్యధిక రేట్లకు అమ్ముతున్న మద్యం సిండికేట్ల పై చర్యలు తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని మొదటి ప్రాధాన్యత మహిళలకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.నిర్మాణ జనరల్ బాడీ కి ముందు ఈ విప్లవ ఉద్యమంలో అమరులైన కామ్రేడ్ స్నేహలత,రంగవల్లి, సుశేన,చింతా లక్ష్మి లాంటి మరెందరో అమరవీరులకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ నాయకులు కోట నాగమణి,కప్పల సూర్యకాంతం,పాయం రాజమ్మ,ఆదిలక్ష్మి,శ్రీదేవి, సమ్మక్క,సునీత,హేమలత తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి గా భూక్య రవీందర్ నాయక్ నియామకం.




వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 17 జులై 2025. మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు, మండల కమిటీ పెద్దలు, పాపయ్యపేట గ్రామానికి చెందిన, భూక్య రవీందర్ నాయక్ ను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ, మండల పార్టీ అధ్యక్షుడు బాల్ ని వెంకన్న , మాజీ ఎంపీపీ జక్క అశోక్ యాదవ్, మండల పార్టీ పెద్దలు , పాపయ్యపేట గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు నా పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు , పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనకు సహకరించిన వారందరికీ, పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

## ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన చేసిన ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుగత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను వమ్ము చేయగా ఆనాడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో 1360 కిలోమీటర్ల పాదయాత్రలో ఎంతోమంది పేదవారు గుడిసెలు జీవిస్తూ ఇళ్ళు లేక ఇబ్బంది పడుతున్న విధానాన్ని చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరమ్మా ఇళ్లకు 5 లక్షల రూపాయలు మంజూరు చేపించి ఇస్తామని హామీలలో భాగంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గానికి 3500ఇండ్లను కేటాయించి పేదవాడి సొంత ఇల్లు చేసే విధంగా ఇల్లు మంజూరు చేపించి నేడు శంకుస్థాపన కార్యక్రమాలు జరుపుకుంటున్న సందర్భంగా తొండల గోపవరం పంచాయతీలో 12 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవ్వగా వాటికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ షేక్ కన్నం సాహెబ్ వాసిరెడ్డి రవికుమార్ హౌసింగ్ అక్తర్ సెక్రెటరీ శ్రీనివాస రావు కాచిపోయిన శేషు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం.



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 17 జులై 2025.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు,అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, లబ్ధిదారుడు బత్తిని కరుణాకర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను,పాపయ్యపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్ ఆధ్వర్యంలో, మొగిలి వెంకట్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు,మండల మైనార్టీ అధ్యక్షుడు అమీర్ ,ఇందిరమ్మ కమిటీ మెంబర్ కన్నం కుమార్, మాజీ వార్డు మెంబర్ మేడి సంతోష్ , సీనియర్ నాయకుడు మండల రవి, ఉప్పరి కొమరయ్య, తాళ్ల సమ్మయ్య,బహుత్ మహేందర్,అన్న కొమురయ్య,ఎదర బోయిన ఉప్పలయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామరాజు కృషి పట్టుదల గొప్పదన్న గజ్వేల్ సి.ఐ సైదా

ప్రజా గొంతుక గజ్వేల్భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాల పవిత్రత, వాటి విశిష్టత తెలియజేసి గజ్వేల్ సి.ఐ సైదా కు గురువారం నాడు అందజేసిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. అనంతరం సి.ఐ సైదా అక్కడ ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ వారందరికీ తలంబ్రాల ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా సి.ఐ సైదా గారు మాట్లాడుతూ... రామకోటి రామరాజు మా పోలీస్ డిపార్ట్మెంట్ అందరి చేతుల మీదుగా గోటితో ఒడ్లను ఒలిపించి భద్రాచల కళ్యాణానికి అందించడం మా అదృష్టం అన్నారు. అలాగే కళ్యాణ అనంతరం తలంబ్రాలు తీసుకొచ్చి ఇవ్వడం రామకోటి రామరాజు రామభక్తి అమోఘం అన్నారు. ప్రతి వ్యక్తితో రామనామాన్ని లిఖింపజెపించడం అనేది అందరికీ సాధ్యం కాదన్నారు. రామకోటి రామరాజుకే సాధ్యమైందన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 18 జులై 2025

# ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జూన్ 17, 16 -7- 2025, బుధవారంపటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్చెరు ఎంఎల్ఎ గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని డ్వాక్రా మహిళలు మెప్మా స్టాల్స్ నిర్వహించారు, ఇందిరా క్రాంతి పథం మహిళా స్వయం సహాయక సంఘాలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు రుణాలు,11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్, పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు .

### ఆశ్రయి ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో

## ఈఎన్టి అవగాహన ప్రోగ్రాం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మండల దేవలమ్మ నాగవరం ఎంపీపీ ఎస్ మరియు జడ్పీహెచ్ఎస్ లో ఆశ్రయ్ ఆకృతి సంస్థ - కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్ నిర్వహించిన ఈ ఎన్ టి / హియరింగ్ / ఇతర వైకల్య స్క్రీనింగ్ మరియు అవగాహన ప్రోగ్రామ్ క్వాల్కమ్ సహకరం తో క్యాంపులు నిర్వహించి మైనపుతో గుర్తించబడిన లబ్ధిదారులకు ఉచిత మందులను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో గురవా రావు ఎంఈఓ హెడ్ మాస్టర్, నరసింహా రెడ్డి హెడ్ మాస్టర్, డాక్టర్ దివ్య ఈఎన్టి స్పెషలిస్ట్, నరేష్ ఆడియోలాజిట్, మహేశ్ మల్టీ డిసిప్లినరీ రెహాబ్ స్పెషలిస్ట్ మరియు ఆశ్రయ్ ఆకృతి బృందం ఈ శిబిరంలో పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించిన సీడ్ పత్తి రైతులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 17 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తి పండించిన రైతుల నుండి ఎకరాకు రెండు క్వింటాల పంటను మాత్రమే కొంటామని సీడ్ ఆర్గనైజర్లు కంపెనీలు రైతులపై షరతులు విధించడంతో పండించిన మొత్తం పంటను విక్రయించాలని నేడు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రైతులను రానివ్వడం లేదంటు కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించిన సీడ్ పత్తి రైతులు, అఖిలపక్ష నాయకులు నిరసన తెలిపారు.ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా భారీగా మోహరించిన పోలీసులు.

## ప్రపంచ ఎమోజీ దినోత్సవం




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ప్రపంచ ఎమోజీ దినం సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థలలోనే అప్పర్ కేజీ విద్యార్థినీ విద్యార్థులకు ఆహ భావాలు ఏ విధంగా ముఖ కావలికలతో తెలుపాలో నేర్పించి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల ఎమోజి అనగా సంక్షిప్తంగా మన భావాలను ఎదుటి వారికి తెలుపడాన్నే ఎమోజి అంటారు ముఖ కవలికలలో ఆహాభావాలను,భావోద్వే గాలను నేర్చుకొని తెల్పడంలో ఉన్న సంతోషాన్ని చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించడం అబ్బురంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చిరునవ్వు, వేడుకల సంబరాలు,ఆనంద భాష్పాలు,పగలబడి నవ్వడం,విచారం,బాధ నోరు మెదపకపోవడం,కోపం,చిరాకు,ఆలోచించడం,ఏడవడం, బిగ్గరగా ఏడవడం,రుచిగా ఉందని తెలపడం,సిగ్గుతో బుగ్గలు ఎరుపెక్కడం, నిద్రపోవడం,చిలిపితనం సిగ్గు పడడం లాంటి భావాలను ముఖ కవలికలతో ప్రదర్శించిన విద్యార్థినీ విద్యార్థుల కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల చైర్మన్ కేవీ బికృష్ణారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భావోద్వేగాలనునేర్పినసమన్వయకర్తలులోవకుమారి,పూజిత,సుమలత,భార్గవి,ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర పోరాటం !




ప్రజా గొంతుక//నర్సాపూర్//జర్నలిస్టుల హక్కులను సాధించేందుకు నిరంతరం పోరాడే సంఘం టి యు డబ్ల్యూజే (ఐ జేయు) మాత్రమే నని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే పైసల్ అన్నారు. గురువారంనాడు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పైసల్ మాట్లాడుతూ దశాబ్దాలుగా జర్నలిస్టుల కోసం తమ సంఘం పోరాడుతుందని




చెప్పారు. మండల స్థాయి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను సాధించడం లోనూ, హెల్త్ కార్డులు మంజూరు చేయడంలోనూ తమ సంఘం ఎంతో కృషి చేసిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో హెల్త్ కార్డుల గురించి అనేకసార్లు విన్నవించామని, ఫలితం లేకపోయిందని చెప్పారు ఈ ప్రభుత్వ హయాంలో కూడా అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు .త్వరలో దీనిపైన ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరిని కలిసి తొలుతగా విన్నవిస్తామని అన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే అవసరమైతే మహాధర్నా చేపడతామని తెలిపారు. వచ్చే ఆగస్టు నెల రెండో తేదీ వరకు జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు.జిల్లా యూనియన్ అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని అనేకమంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు రాలేదని చెప్పారు జిల్లా కేంద్రంలో సంగారెడ్డి తో పాటు అనేక చోట్ల జర్నలిస్టులు విన్నవిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు అందుకని త్వరలో దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అంతేకాకుండా ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డును అందించేందుకు తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు అయినప్పటికీ ఆలస్యం జరుగుతున్నందున జర్నలిస్టు కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి జర్నలిస్టులకు వైద్యం భారంగా మారిందని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే హెల్త్ కార్డుల పాలసీని ప్రకటించాలని కోరారు. జర్నలిస్టుల గ్రూప్ ఇన్సూరెన్స్ పై కూడా జిల్లా స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంటామని అన్నారు. యూనియన్ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు అనేక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్ ,ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్దిక్,హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, అజిత్, సిద్దన్న పాటిల్, విల్సన్, మసూద్ ఖాన్, మథిన్, మల్లేశంబాసిత్, ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, సత్యనారాయణ, వెంకటేష్ యాదగిరి, హాజీ, నరేష్, మినాజ్, ఆంజనేయులు సంతోష్ , హరి, కృష్ణతదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా సమావేశానికి హాజరైన ఎం ఏ కే పైసల్ కు యూనియన్ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.



## హెూలీయ దాసరి సంక్షేమ సంఘం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 17( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజమండలం అధ్యక్షు డిగా మద్ది బీసన్న,ప్రధా న కార్యదర్శిగా ఉప్పు చిన్న జమ్మన్న,కోశాధికారిగా ఉప్పు జమ్మన్న,మిగతా పోస్టులకు మొత్తం 21 మంది సభ్యులు ఎన్నుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు రాష్ట్ర ఉపాధ్యక్షులు అత్తరు వెంకటేష్, జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి,జిల్లా కోశాధికారి ఉప్పు వీరన్న,జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు కృష్ణ,జిల్లా మీడియా ఇంచార్జ్ మద్ది అంజి,జిల్లా గౌరవ సలహాదారులు ట్రంప్ ఇట్ వీరన్న,జిల్లా సంయుక్త కార్యదర్శి ఉప్పు జమ్మన్న,గద్వాల మండల అధ్యక్షు లు బొల్లు రాజశేఖర్, బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప,ఎస్సీ 57 ఉపకుల వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తరు ఉరుకుందు , హెూలీయ దాసరి సంఘం సీనియర్ నాయకులుచిన్న వీరన్న, పెద్ద బుడ్డయ్య ఉప్పు నడిపి రాముడు,ఉప్పు పెద్ద వెంకటన్న,ఉప్పు చిన్న వెంకటన్న,అత్తరు ఉండవెల్లి పెద్ద వీరన్న,ఉప్పు ఆంజనేయులు,మది తిప్పయ్య,పిన్నం విజయ్గడ్డం వీరన్న,తదితరులు పాల్గొన్నారు.




## పెన్షన్ మాట మరిచిన సీఎం

రంగారెడ్డి, జూలై 17. ప్రజా గొంతుక ప్రతినిధి):వికలాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు బూడిదకాజేసిన ప్రభుత్వాన్ని ప్రజలు మర్చిపోరని ఎన్పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షుడు కురువునేల్లి వెంకట్ తీవ్రంగా హెచ్చరించారు. నెలకు ?6000 చేయూత పెన్షన్ ఇచ్చే హామీపై ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు వేయని ప్రభుత్వం, ఇప్పుడు మౌనంగా ఉండటం శోచనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దీని ఫలితం తట్టుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.కలెక్టరేట్ ఎదుట విరుచుకుపడ్డ వికలాంగులురంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించిన ధర్నాలో వెంకట్ మాట్లాడుతూ %‘ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నవాడు ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తుంచేసుకున్నాడు. పెన్షన్ పెంచకపోతే, మళ్లీ మిమ్మల్ని ప్రజలు గెలిపిస్తారా?” అని నిలదీశారు. పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం అన్యాయమన్నారు.

## మానవత్వం చాటుకున్న గద్వాల్ సీఐ టంగుటూరి శ్రీను...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 17 (ప్రజాగొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం దగ్గర సీడ్ పత్తి రైతులు ధర్నా చేస్తుండగా ఒకవైపు వృత్తి ధర్మం చేస్తూనే మరో వైపు వృద్ధురాలు బయటకు వెళ్లాడనికి ఇబ్బంది పడుతున్న తరుణంలో ఆమెకు సహాయం అందించి మానవత్వం చాటుకున్న గద్వాల సీఐ టంగుటూరి శీను.



## లింక్ రోడ్డుకు శంకుస్థాపన

శంషాబాద్, జూలై 17(మన సాక్షి గొంతుక:శంషాబాద్ మండలంలోని పిల్లోనిగూడ నుండి మక్తగూడ, గూడూరు, మల్లాపూర్, నానాజిపూర్ వరకు అనుసంధానించే లింక్ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ రహదారి అభివృద్ధి పనులు రూ.8 కోట్ల 9 లక్షల నిధులతో చేపట్టబోతున్నారు. శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్, విర్లపల్లి శంకర్ కలిసి పునాది వేసారు.“ప్రతి గ్రామానికి అభివృద్ధే లక్ష్యం” %-% టి.ప్రకాష్ గౌడ్ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ %-% “ఇకపై పల్లెలు నిర్లక్షించబడే కాలం కాదు. పట్టణాల మాదిరిగానే రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించడమే మా కర్తవ్యం. గ్రామాల మధ్య అనుసంధానంతో ప్రజలకు ఉపాధి, రవాణా, వాణిజ్య అవకాశాలు పెరుగుతాయి” అని వివరించారు.“ప్రతి ఓటుకు ప్రతిఫలం చూపిస్తాం” %-% విర్లపల్లి శంకర్షాద్నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ మాట్లాడుతూ %-% “జనాలు ఆశతో ఓటు వేస్తే, ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. ఈ రహదారి పల్లెలను కలిపే ప్రాజెక్ట్ మాత్రమే కాదు, స్థానిక అభివృద్ధికి దిక్సూచి. పనుల్లో నాణ్యత కోసం అధికారులు కఠినంగా పర్యవేక్షణ చేయాలి” అని స్పష్టం చేశారు.ప్రజల స్పందన:ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు మాట్లాడుతూ “ఇప్పటి వరకు మట్టిరోడ్లతోనే నడవాల్సి వచ్చేది. ఇప్పుడు పక్కా రహదారి వస్తుండటంతో చాలా ఊరట. పిల్లల చదువు, రైతుల రవాణా, పెద్దల అవసరాలు... అన్నిటికీ ఇది మార్గం” అని ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం %-% నాయకుల కృతజ్ఞతలుగ్రామానికి చెందిన నాయకులు కార్యక్రమానికి వచ్చిన శాసన సభ్యులను ఘనంగా స్వాగతించి, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. “ఈ రహదారి వల్ల వాణిజ్యానికి ఊపు వస్తుంది. కాలినడక మార్గం నుంచి పక్కా రహదారి వైపు మారుతున్నాం” అని పేర్కొన్నారు.పాల్గొన్నవారు:మాజీ జెడ్పీటీసీ నీలాటి తన్వి రాజ్, మండల పార్టీ సీనియర్ నాయకుడు కే చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ నాయక్, బ్యాంకు చైర్మన్లు శ్రావణ్ కుమార్, దవణాకర్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్, సర్పంచ్ కర్రే బుచ్చమ్మ, ఎంపీటీసీలు సరిత, రవీందర్, రుద్రా శంకర్ (సుష్మ వెంచర్ అధినేత), గుడాల కృష్ణ గౌడ్, హెూమ్ల నాయక్, కోటేశ్వర్, కే నరసింహ, జుర్కి రమేష్ పటేల్, పి సుధాకర్, శ్రీధర్ గౌడ్, కే మహేష్, బి వెంకటేష్, రఘు, రమేష్, శకర్, శీనూ, అజయ్య, కిష్టయ్య, గొపాల్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




# రైతులు ఉత్పత్తి చేసిన పత్తి విత్తనాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని...





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 17 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్లో గురువారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో పత్తి విత్తన కొనుగులుపై వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అధిక ప్రాధాన్యతను ఇస్తుందని,రైతులకు ఇబ్బంది కలగకుండా వారు పండించిన పత్తి విత్తనాలను కచ్చితంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి విత్తనాలు జిల్లాలో ప్రధాన ఆదాయ మార్గమని జిల్లాలో 40 వేల ఎకరాల్లో రైతులు పత్తి విత్తన సాగు చేస్తున్నారని తెలిపారు. 35 కంపెనీల ద్వారా పంపిణీ చేసిన విత్తనాల ప్రకారంగా రైతులు పండించిన సీడ్ పత్తి విత్తనాలను వారికి లాభం చేకూరే విధంగా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల అపోహలను తొలగించే విధంగాకంపెనీలు పండిన పూర్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నట్లు లిఖితపూర్వక హామీ పత్రం వెంటనే సమర్పించాలని ఆదేశించారు. రైతుల శ్రమను వృథా చేయకుండా వారు పండించిన పంట మొత్తాన్ని సీడ్ కంపెనీలు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. గత రెండు రోజులుగా జిల్లాలో ఏర్పడిన సమస్యను పరిష్కరించే విధంగా పూర్తి సహకారం అందించాలని కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ సూచించారు. రైతుల హక్కులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. రైతులు ఎలాంటి అపోహాలను ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, గత రెండు రోజులుగా బింగి దొడ్డిలో నాలుగు గంటల పాటు రోడ్డుపై రైతుల ధర్నా వల్ల అనేక లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తాయని తెలిపారు. ఇలాంటి సమస్యలు మునుముందు జరగకుండా జాగ్రత్తలు వహించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖకు ముందుగానే తెలియజేయాలన్నారు. గత 30 సంవత్సరాలుగా పాటించిన నిబంధనల ప్రకారం రైతుల పండించిన పత్తి విత్తనాలను కంపెనీ యజమానులు, విత్తన ఆర్గనైజర్లు కొనుగోలు చేసి సమస్య పరిష్కారానికిసహకరించాలన్నారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని,వారికి న్యాయం జరిగేలా ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈరోజు జరిగిన సంఘటనలపై అపోహలు నమ్మరాదన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన జిల్లా యంత్రాంగానికి తెలియపరిచినట్లయితే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లతో మాట్లాడి, సీడ్ పత్తి రైతులు పండించిన చివరి గింజ వరకు కొనేలా కంపెనీల ప్రతినిధులను ఒప్పించడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి ఈ మేరకు లిఖితపూర్వక హామీ పత్రం తీసుకోవడం జరిగిందన్నారు. అపోహాలను నమ్మవద్దని రైతులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ సుచరిత, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏ డి ఎ సంగీతలక్ష్మి, సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు



# జీవిత బీమా చెక్కు అందజేత

**బీమాఉంటే ధీమా ఉన్నట్టే భీమలేని జీవితం గమ్యంలేని ప్రయాణంలాంటిది. కుల్కచర్ల ఎస్సై.రమేష్.**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో గత సంవత్సరం ఈ గ్రామానికి చెందిన ఎర్రం రాములు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 21,805 వేల పాలసీ తీసుకున్నారు.ఈ పాలసీ తీసుకున్న 50 రోజుల లోపే కరెంట్ షాక్ తగిలి ఆయన మరణించడం జరిగింది.నామిని అయినా ఎర్రం లక్ష్మికి 7 లక్షల ఇరవై తోమ్మిది వేల బీమా చెక్కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు గురువారం జీవిత బీమా చెక్కును స్థానిక ఎస్సై.రమేష్ కుమార్ చేతుల మీదుగా నామికీ అందజేయడం జరిగింది.అలాగే ప్రతి నెల 3000 రూపాయలు పెన్షన్ రూపంలో 14 సంవత్సరాల పాటు మొత్తం 12 లక్షల 30,000 వేలు ఇవ్వడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఎస్సై.రమేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి గాలి,నీరు,కూడు,గూడు ఎంత అవసరమో జీవితానికి సంబందించి జీవిత బీమా కూడా అంతే అవసరమని అన్నారు. భారతదేశ జనాభా 150 కోట్లు దాటినప్పటికీ కేవలం 10 నుండి 12 శాతం మందికి మాత్రమే ఇన్సూరెన్స్ కలిగి ఉన్నారన్నారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇన్సూరెన్స్ గురించి తెలియక చాలామంది పాలసీలు చేయలేకపోతున్నారని అన్నారు. కావున ప్రతి ఒక్కరు ఏదైనా జీవితంలో ఒక పాలసీ కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ఏజీఎం శ్రీనివాస్,రీజినల్ మేనేజర్ సురేష్,మాజీ సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పద్మ రఘు గౌడ్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివో మందుల శంకర్,కంపెనీ ఎంప్లాయిస్,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## తాండూరు నూతన సీఐ దేవయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా తాండూరు గురువారంగా బాధ్యతలు నూతన సీఐగా బాధ్యతలు తీసుకున్న దేవయ్య ని తాండూర్ సిపిఐ మండల కార్యదర్శిసాలిగామసంతోష్ మాజీ ఎంపీపీామెర మల్లయ్యమాదారం టౌన్షిప్ శాఖ కార్యదర్శిపట్టి శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాల తో సన్మానించినారు



# కాసాలలో ఘనంగా బోనాల పండుగ



ప్రజా గొంతుక//హత్నూర జులై17//సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో గురువారం బోనాల పండగను ఘనంగా జరుపుకున్నారు.బోనాల పండుగ ను పురస్కరించుకొని గ్రామంలోని దేవాలయాలను పూలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల పండగ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహిళలు సంఘం నుండి బోనాలను ఊరేగింపుగ పోచమ్మ తల్లి ఆలయం వరకు వెళ్లి అక్కడ అమ్మవారికి బోనం సమర్పించి తమ తమ మొక్కులు తీర్చుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు మంచిగా పండి రైతన్నలు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కోటం ల వెంకటేష్,యాట కానీ భిక్షపతి,శరత్ చంద్ర,%ుు% జాక్క పల్లి వీరెశ్, ఆందోలు ఆశయ, ఆందోలు కళ్యాణ్,బ డం పేట,ప్రభు,చేరుముందటి ఆశయ్య , ఆందోలు యాదగిరి, ఆందోలు ఆంజనేయులు, ఆందోలు నర్సింలు,రాములు, ఆందోలు నగేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా భుక్యా చాత్రు బాధ్యతల స్వీకరణ



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా భుక్యా చాత్రు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. భుక్యా చాత్రు గతంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖ ఉప సంచాలకులుగా పని చేశారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులు మరియు రేషన్ కార్డుల పంపిణీ.

**ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి.**

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 17 :మెదక్ జిల్లా. నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆహార భద్రత, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు డా. వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శివంపేట మండలానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులు 56 మరియు రేషన్ కార్డులు 456 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి, పాల్గొనారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల బాగోగులే మా ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యం. కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి, ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేర్చుతుంది. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తాం అని స్పష్టం చేశారు.ప్రతి లబ్ధిదారుడు 600 స్క్వేర్ ఫీట్స్ లోపు ఇంటిని నిర్మించుకోవాలి. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కట్టిస్తాం అని హామీ ఇచ్చారు.మహిళల శక్తి మరియు ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తూ, మంత్రి గ ఇంద్ర మహిళ శక్తి పథకం గురించి మాట్లాడుతూ ఇంద్ర మహిళ శక్తి ద్వారా మహిళలు ఆర్థికంగా ముందుకు వస్తున్నారు. స్వయం శక్తితో స్వయం ఉపాధిలో రాణిస్తూ చిన్నతన బిజినెస్‌లు నిర్వహిస్తూ తమ కుటుంబాలను ఆదుకుంటున్నారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, శివంపేట మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, చింతల కరుణాకర్ రెడ్డి,మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పడమటి తండా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం





ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో... బీజేవైఎం మహేశ్వరం ఉపాధ్యక్షులు కాట్రావత్. వినోద్ రాథోడ్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి.. గ్రామంలో ఉన్న పెద్దలు భారీ సంఖ్యలో తరలి రావడం జరిగింది. వైద్యులు ప్రతి ఒక్కరిని సమస్యలు అడిగి తెలుసుకోవడం మరియు ఉచిత వైద్య శిబిరంతో పాటు రక్తం దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం కాట్రవద్ వినోద్ రాథోడ్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు చంద్రశేఖర్, శశికాంత్, నరేష్, ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ.. లో ఉన్న పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది పి. తావు, కే కృష్ణ పి సురేష్ పి భాస్కర్ ఎన్. రాజు పి రవి ఏ కృష్ణ కే మోహన్ కె. హరిచంద్ర వి శ్రీను తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు బీజేవైఎం మహేశ్వరం మండల్ ఉపాధ్యక్షులు కాట్రవత్. వినోద్ రాథోడ్ ప్రతి ఒక్కరికి మరియు ఆర్కాన్ ఆస్పత్రి యజమానానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.



## చౌడపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని సన్మానించిన పరిగి ఎమ్మెల్యే

ప్రజాగొంతుక,చౌడాపూర్:గురువారం రోజున చౌడపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,నూతన చౌడాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావాలి గోపాల్ ని సన్మానించిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి.ఈ సందర్భంగా కావాలి గోపాల్ మాట్లాడుతూ చౌడాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలందరితో కలిసిమెలిసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్యగౌడ్,చెన్నయ్య,గోపాల్,రాములు,యాదయ్య,నర్సింలు,సింగర మణ శీను,జంగయ్య,మణికంఠ,రాఘవేందర్,నవీన్,జంగయ్య,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 18 జులై 2025

# నర్సంపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి – రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం లక్నేపెల్లి నుండి తిమ్మంపేట,మహ్మదాపురం మీదుగా దుగ్గొండికి వెళ్ళడానికి,గిర్నిబావి నుండి నందిగామ వరకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నా విషయం తెలుసుకొని,ఆ గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని నర్సంపేట డిపో మేనేజర్ కి వినతి పత్రం అందచేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డిఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డిమాట్లాడుతూ ప్రజాపాలన అంటూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అని చెప్పి అధికారంలోకి వచ్చి గ్రామాలకు అస్సలు బస్సు సౌకర్యమే కల్పించలేదు,ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు మరియు మహిళలకు ఇబ్బంది కలగకుండా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు..ఈ సమస్య వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం,ప్రజా సమస్యలపైన భారతీయ జనతా పార్టీ తరుపున కొట్లాడుతామని తెలియజేశారఈ కార్యక్రమంలో రాష్ట్రా కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి మోర్చా రాష్ట్రా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు జిల్లా మోర్చా కన్వీనర్ కునమ్మల్లా పృథ్వీ ,శీలం సత్యనారాయణ ,కుంభం కోమల్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ,దుగ్గొండి మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి ,కొండపాక మధు ,జిల్లా నాయకులు,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,నియోజకవర్గ నాయకులు,పట్టణ,మండల ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు



# బోనాలపండుగ తీర్మానం

## జులై 24న మరియు 27న జల్ పల్లి గ్రామంలో బోనాలు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జెల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని జల్ పల్లి గ్రామంలో కోట మైసమ్మ సమీపంలో గ్రామ పెద్దల సమక్షంలో ఈనెల తేదీ 24 నాడు కట్ట మైసమ్మ బోనాలు తేదీ 27 నాడు గ్రామ బోనాలు జరుపుకోవాలని గ్రామ పెద్దలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆటపాటలతో బోనాలు జరుపుకోవాలని గ్రామ పెద్దలు.విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో. 16 వార్డు మాజీ కౌన్సిలర్ బుడుమల యాదగిరి. మాజీ ఎంపిటిసి దూడల శ్రీనివాస్ గౌడ్. మాజీ ఎంపిటిసి యంజాల జనార్ధన్. మరియు గ్రామ పెద్దలు దూడల కృష్ణ గౌడ్ యంజాల సురేష్. యంజల సుదర్శన్. కే విట్టల్ బాబా. వై.మహేందర్ వై జంగయ్య. ఎస్ సత్తిరెడ్డి. పోలెమోని జంగయ్య. డి శేఖర్ గౌడ్.ఎస్ గోపాల్ రెడ్డి రాపోల్ నరసింహ. జి రాములు. ఆర్ బాలయ్య. వై రామారావు. పి నాగేష్. వై నరసింహ. జె రాజు. వై యాదగిరి. మరియు గ్రామ పెద్దలు చిన్నల్లు పాల్గొన్నారు



# "స్కూల్ బ్యాగ్స్" "షూస్ సాక్స్" మరియు "బెల్ట్ టై" పంపిణీ.

మద్దూరు మండలం::ప్రజాగొంతుక ప్రతినిది:: (ఏలూరి,బాలకృష్ణ) జులై:17:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గురువారం రోజు "శ్రీ షిరిడి సాయిబాబా టెంపుల్ ట్రస్ట్ చైర్మన్, తౌటి భూమయ్య" ఆధ్వర్యంలో (స్కూల్ బ్యాగ్స్) (షూస్ సాక్స్) (బెల్ట్ టై) పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.హరిప్రసాద్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తౌటి భూమయ్య మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని నేడు ప్రతి పరీక్షల్లో వారు వారి సత్తా చూపిస్తున్నారని విద్యార్థిని విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల ఎం.ఈ.ఓ జి.వరదరాజు, హైకోర్టు అడ్వకేట్ రాజేష్, ప్రొఫెసర్ ఈటెల సమ్మన్న, విద్యావేత్త చంద్రమౌళి, లెక్చరర్ పవన్, బి.జె.పి రాష్ట్ర బాధ్యులు బొంగోని సురేష్ గౌడ్, మాజీ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం వార్, మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సచివాలయంలో నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ మరియు నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సచివాలయంలో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు 2025 గురువారం రోజున కన్నుల పండువగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా సచివాలయ మహిళా ఉద్యోగులు రంగురంగుల సంప్రదాయ వేషధారణలో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలించగా, బ్యాండ్ మేళాలు, డప్పు వాయిద్యాలు, పోతురాజుల వీరంగంతో ఉత్సవ ప్రాంతం సందడిగా మారింది. సచివాలయ ఉద్యోగులు, నాయకులు నృత్యాలతో కార్యక్రమానికి మరింత అందాన్ని చేకూర్చారు. పలహారం బండి ఊరేగింపు నార్త్ పోర్టికో నుంచి ప్రారంభమై అమ్మవారి ఆలయం వరకు నిర్వహించబడింది. ఉద్యోగులంతా కలిసిమెలిసి పాల్గొని భక్తిశ్రద్ధలతో ఊరేగింపును ముందుకు నడిపించారు. వివిధ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం, శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించడంతో పాటు, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడింది. సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి,జనరల్ సెక్రటరీ ప్రేమ్, ట్రెజరర్ కైలాష్,ఇతర ఆఫీస్ బేరర్స్, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సహా వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వన మహోత్సవానికి నర్సరీలు సిద్ధం చేయాలి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 17 : మెదక్ జిల్లా. వనవాసంలో మొక్కలు నాటే ఎందుకో నర్సరీలను సిద్ధం చేయాలని శివంపేట మండల ఇంచార్జ్ ఎంపీడీవో తిరుపతిరెడ్డి సూచించారు. గురువారం శివంపేట మండలం, కొంతన్ పల్లి,దంతాన్ పల్లి గ్రామాల్లో పర్యటించిన నర్సరీలను పరిశీలించారు. గ్రామంలో మొక్కలు నాటేందుకు ప్రాంతాలను ఎంపిక చేసుకొని సిద్ధం చేయాలని సూచించారు. వన మహోత్సవం విషయంలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు.




# విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఈనెల 23 న విద్యాసంస్థల బంద్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ప్రభుత్వ విద్య రంగం పరిరక్షణకై ఉద్యమిద్దంఫీజులు నియంత్ర చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి ఏ ఐ ఎస్ యఫ్, ఎస్ యఫ్ ఐ, పి డి ఎస్ యూ,విద్యారంగ సమస్యల పరిష్కారానికైప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులును నియంత్రించాలని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23న విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్థానిక ఖమ్మం నాడు గిరి ప్రసాద్ భవన్ లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ సన్నాహక సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ఎస్ యఫ్ ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్ పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి మస్తాన్ లు, మాట్లాడుతూరాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపించడం లేదని విమర్శించారు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల మీదున్న ప్రేమ ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యాసంస్థల మీద లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం లాలూచీ విధానానికి నిదర్శనం అన్నారు ఎవరికివారు ఇష్టానుసారంగా వారికి నచ్చిన విధంగా ఫీజులు నిర్ణయించుకొని విద్యార్థుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు పాఠశాలలో వ్యాపార కేంద్రాలుగా మార్చుకొని స్టేషనరీ సైతం తమ పాఠశాలలోనే విక్రయిస్తూ విద్యావ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల తీరు కనిపిస్తుందన్నారు డొనేషన్ల పేరుతో పాటు ఫీజులు అధికంగా వసూలు చేయడంతో పాటు యూనిఫాంలో పుస్తకాలు తమ వద్ద కొనుగోలు చేయాలంటూ తల్లితండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు 23న జరిగే బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థి తల్లిదండ్రులు బంద్ కు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ఏ ఐ ఎస్ యఫ్ జిల్లా సహాయ కార్యదర్శిలు మధు శివ నాయక్ వంశిఎస్ యఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు త్రినాద్ లోకేష్పి డి ఎస్ యూ జిల్లా నాయకులు శ్రీకాంత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు..




# హైదరాబాద్ ఏసీపీని కలిసిన కంజర్ల కృష్ణ మూర్తి,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం జులై 17,విశ్వకర్మ జాతిముద్దుబిడ్డ,క్రమశిక్షణకు మారుపేరు, మనసున్న మారాజు, ఆపదలో నేనున్నా అంటూ అభయహస్తం ఇచ్చే ఆపద్బాంధవుడు,విశాల హృదయుడు, శౌర్యవంతుడు, హైదరాబాద్ ఏసిపి శ్రీ కే.ఎమ్ కిరణ్ కుమార్ 34 సంవత్సరాలు పోలీసు శాఖలో సర్వీసును పూర్తి చేసుకొని 35వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ మరియువిశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి బ్రహ్మ శ్రీ కిరణ్ కుమార్ ని కలిసి సన్మానించి, హార్దిక శు భాకాంక్షలు తెలియడం జరిగింది, ఈ కార్యక్రమంలో, రాజేందర్ చారి, సునంద, సాయి వెంకట హర్ష, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఫోన్ ట్యాపింగ్ పాల్పడిన జగదీశ్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి



సూర్యాపేట లో బిసి జెఏసి ఆధ్వర్యంలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం ప్రజా గొంతుక న్యూస్, (జులై 17)సూర్యాపేట: ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, బీసీ జెఏసి రాష్ట్ర సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్ ను నేరుగా ఎదుర్కోలేకనే మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జి, జగదీశ్ రెడ్డి ఫోన్ టాపింగ్ కు పాల్పడ్డాడని వెంటనే ఎమ్మెల్యే పదవి రాజీనామా చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, జగదీష్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను బిసి జెఏసి నాయకులు దహనం చేసి మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన వట్టె జానయ్య యాదవ్ గెలుపు ను ఫోన్ టాపింగ్ తో జగదీశ్ రెడ్డి అడ్డుకున్నాడని అన్నారు. ఓటమి భయంతో దిగజారుడు రాజకీయాలు,జానన్నను భౌతికంగా లేకుండా చేసేందుకు అగ్రవర్ణాలు కుట్రలు పన్నతున్నాయని విమర్శించారు. జగదీశ్ రెడ్డి నీతి,నిజాయితీగా గెలిసి ఉంటె వెంటనె రాజీనామా చేసి పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. జానయ్య తో పాటు అనుచరల ఫోన్‌లను కూడా ట్యాపింగ్ చేసి వ్యక్తిగత స్వేచ్ఛను హరించండం సిగ్గుచేటని తెలిపారు. సమాజంలో సింహభాగం ఉన్నబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సమాజం మొత్తం జానన్న వెంటే ఉందని,ఇక అగ్రవర్ణాల కుట్రలను సాగవ్వమని అలాంటి చర్యలను తిప్పికొడతామని బీసీ జెఏసి నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్,వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న యాదవ్,బొల్లె సైదులు,మీర్ అక్బర్,బారి అశోక్ యాదవ్,ఆవుల అంజయ్య యాదవ్,మాజీ ఎంపీటీసీ ఉప్పుల మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ కలం చర్ల చెంద్రయ్య, సూపర్ సైదులు,కోల కరుణాకర్,పగిళ్ల శరత్,సురేష్ యాదవ్,చింతకాయల జానయ్య,బూర కిరణ్ గౌడ్,ఆవుదొడ్డి శ్రీకాంత్,వాట్యాల శేఖర్,దాసరి నగేష్,గుంటూరు విజయ్,వల్లాల బుచ్చయ్య యాదవ్, వట్టె లింగరాజు,ఉప్పునూతల కోటేష్,కిరణ్,మల్లికార్జున్ యాదవ్,రాగం లింగయ్య యాదవ్, గోడదాటి శ్రీను,బంగారి అనిల్, చల్లా వెంకన్న, సుమన్,నాగు,మరియు మహిళలు, బీసీ సంఘాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులుచేబ్రోలు వెంకటేశ్వర్లు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలబ్ధిదారుల ఆనందోత్సవాలుప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్ధిదారులుకార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బోనకల్ మండలం చిన్న బీరవల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు ప్రారంభమయ్యాయి. లబ్ధిదారులు శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఎన్నో ఏండ్ల కల నేడు ఫలించిందని లబ్ధిదారులు ఆనందోత్సవాల తో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ చేబ్రోలు వెంకటేశ్వర్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## పర్యావరణపరిరక్షణకు పాటు పడాలి




ప్రజా గొంతుక న్యూస్, (జులై 17)సూర్యాపేట:ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తెలిపారు. గురువారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు ఆర్యవైశ్య హరిత స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటకు చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంయుక్తకార్యదర్శి,యువ వ్యాపార వేత్త సోమ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ లోని కనకదుర్గ దేవాలయం లో 32 పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మీ కాంత్ మాటాడుతూ రోజురోజుకు పర్యావరణము క్షీణించిపోతుందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మీ ఇంటితో పాటు మీ పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. పుట్టినరోజులు, పెళ్లిరోజుల సందర్భంగా ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటున అందించాలన్నారు. సోమ ప్రవీణ్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కలకోట లక్ష్మయ్య,మిట్టపల్లి రమేష్, బచ్చు పురుషోత్తం ,మంచాల శ్రీనివాస్ కనకదుర్గ దేవాలయం అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ,కమిటీ తూడి విద్యాసాగర్, మిర్యాల కొండల్ రావు, ముప్పరపు బాబురావు,చల్లా సత్య నారాయణ, కందిమల్ల సత్యనారాయణ,కందిబండ సూరయ్య, బజ్జూరి శ్రీనివాస్,వంగపల్లి బాలకృష్ణ,విజయలక్ష్మి,సరిత తదితరులు పాల్గొన్నారు..

## సీఎం సహాయ నిధి పేదోడికి అండ కెఎల్ఆర్

లబ్ది దారునుకి సీఎంర్ఫ్ చెక్కు అందజేత, ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామ నికి చెందిన దప్పు భాగ్యమ్మ భర్త లేట్ జంగయ్య సీఎం రిలీఫ్ పండ్, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైనా చెక్కును ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏ. రాజేందర్,మండల సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య ఇందిరమ్మ కమిటీ మెంబర్ కడల భాస్కర్ సీనియర్ నాయకులు కే. జె. ప్రసాద్ పాల్గొన్నారు..



## మాల మహానాడు మండల అధ్యక్షునిగా సల్వాది ప్రభాకర్..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు. జాతీయ మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య ఆదేశా నుసారం మండలంలోని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు లకుమల మధుబాబుఆధ్వర్యంలో మండల మాల మహానాడు అధ్యక్షునిగా గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన సల్వాది ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగా కల్వపల్లి గ్రామానికి చెందిన గోగు జంగయ్యలను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సల్వాది ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలోని ఉన్న మాల కులస్తులందరినీ ఏకతాటిపైకి తెచ్చి అందరి సహకారంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైనటువంటి వారందరికి అందజేయుటకు కృషి చేస్తానన్నారు. కులస్తులందర్నీ ఐకమత్యం చేస్తూ ముందుకు సాగుతన ని అన్నారు ఈ కార్యక్రమంలో గోగు రమేష్ కాశిమల్ల నగేష్ మాధరి రమేష్ ఎర్ర వినయ్ కుమార్ సల్వాది రజినీకాంత్ మర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర రహదారిపై యువకుడిని అడ్డగించి దారుణ హత్య..?

గత సంవత్సరం నుంచి గ్రామ యువతితో కొనసాగిన ప్రేమ సంబంధం...?ప్రేమను విరమించాలన్న హెచ్చరికలు ఫలించకపోవడంతో దాడి..?పాత వైన్స్ వెనక కత్తులతో పొడిచి హత్య...కేసు నమోదు, దర్యాప్తు ప్రారంభం...?ప్రేమ విషయంలో యువకుడి దారుణ హత్య...?గొల్లపెల్లి జులై 17 ప్రజా గొంతుక(గాజుల ప్రభాకర్) ప్రేమ వ్యవహారం యువకుడి ప్రాణాలను బలిగొంది. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం ఓ దారుణ హత్య చోటుచేసుకుంది.కిషన్ రావు పేట్ గ్రామానికి చెందిన చల్లూరి మల్లేష్ అనే యువకుడిని అడ్డగించి రాష్ట్ర రహదారి పైన ఉన్న పెద్దవాగు వంతెన పై కొందరు కత్తులతో పొడిచి హతమార్చిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. మృతుడు మల్లేష్ గ్రామానికి చెందిన యువతితో గత సంవత్సరం నుంచి ప్రేమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో కొద్ది రోజుల కిందట కేసులు కూడా నమోదైనట్లు సమాచారం. యువతి కుటుంబ సభ్యులు పలుమార్లు మల్లేష్ ను హెచ్చరించిన.ప్రేమ వ్యవహారంలో మార్పు రాలేదు. ఈ నేపథ్యంలో గురువారం మల్లేష్ ను ప్రేమించిన యువతి బంధువులు అడ్డగించి తీవ్రంగా కొట్టి అనంతరం పాత వైన్స్ షాప్ వెనక ప్రాంతానికి తీసుకెళ్ళి కత్తులతో పొడిచి హతమార్చినట్లు తెలిసింది. హత్య అనంతరం మృతదేహాన్ని అక్కడే వదిలి వారు పరారైనట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.





## ఇందిరమ్మఇండ్లువేగవంతంచేయాలి

ఎంపీడీవో జలంధర్ రెడ్డి వలిగొండ జులై 17 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం చేయాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు ఆయన గురువారం మండలంలోని వెల్వర్తి మొగిలి పాక కేర్చిపల్లి. కంచనపల్లి దాసిరెడ్డిగూడెం పులిగిల్ల గ్రామాలలో పర్యటించారు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి వెంటనే తొందరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు అదేవిధంగా ఉపాధి హామీలో భాగంగా మొక్కలు నాటాలని ప్రతి ఇంటికి మొక్కలు పంపే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీసం నరేందర్. జె.సైదులు. మత్స్యగిరి బి పావని ఎం సరిత తదితరులు పాల్గొన్నారు

## చిన్నారికి ఆశీర్వచనాలు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వరరావు మనవుడు పుట్టినరోజు సందర్భంగా పలువురు ఆశీర్వాదం అందజేసినారు కార్యక్రమంలో డీసీసిబి సెక్రటరీ కనపర్తి వెంకటేశ్వరరావు రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యఅంబటి వెంకటేశ్వరరావుఆలస్యం రవి తోటకూరి వెంకట నరసయ్య ఆలస్యం బసవయ్య నన్నక అప్పారావు కొమ్మినేని వెంకటేశ్వరరావు సామినేని అప్పారావు ఎల్లంపల్లి చిన్న అప్పారావు మండేపూడి మదన్ ఆలస్యం శ్రీనుఆలస్యం శంకర్ నెల్లూరి రమేష్ ఇమ్మడి కాశయ్య తోటకూరి సత్యం కిలారి చంద్రశేఖర్ ముత్తినేని వెంకటేశ్వరరావు బొర్రా ప్రసాద్ వెచ్చ మంగపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయమా. ప్రభుత్వ కార్యాలయమా.

తుక్కుగూడ మున్సిపాలిటీలో.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కటౌట్స్.. తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో అసలు ఏం జరుగుతుంది?... ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో.. బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కూడిన కటౌటు చూసి ప్రజలు ఇది బిఆర్ఎస్ కార్యాలయము లేదంటే.. ప్రభుత్వ కార్యాలయమా.. కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కటౌట్ ని తుక్కుగూడ మున్సిపాలిటీ ఎదురుగా పెట్టడం పట్ల ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే అధికారంలో ఉన్న ఏ ఒక్క నాయకులది ఫోటోలు వేయకుండా బిఆర్ఎస్ పార్టీకి సొంతం అయినట్టుగా కటౌట్లు దర్శనం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది తుక్కుగూడ మున్సిపాలిటీ ఆఫీస్ ఎదుట బిఆర్ఎస్ పార్టీ కటౌట్ చూసి ప్రజలు ఖండిస్తున్నారు




## యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఎన్నిక







ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ నల్లగొండ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సంస్కృతిక విభాగం జిల్లా కమిటీ పూర్తి కార్యవర్గం నియామకం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశు రామ్ గౌడ్ మరియు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వినయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీని నిర్వహించడం జరిగింది ఈ కమిటీకి సభాధ్యక్షులుగా నల్లగొండ జిల్లా సంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగాల సుమలత గౌడ్ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ విచ్చేసారు కార్యక్రమాన్న ఉద్దేశించి సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు మాట్లాడుతూ గౌడల హక్కుల కోసం అనునిత్యం కొట్లాడుతూ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ముందుకు కొనసాగుతుంది సంస్కృతిక విభాగాలు కూడా తోడుగా పోరాటం చేస్తుంది రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంస్కృతిక విభాగం విస్తృతంగా వేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ పాల్గొన్నవారు మహిళా విభాగం అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్ గారు మహిళా విభాగం కార్యదర్శి అనంతుల నవ్య శ్రీ గౌడ్ గుండ్రాంపల్లి గ్రామ అధ్యక్షులు బొడిగె అంజయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి బొడిగె రవీందర్ గౌడ్ నల్గొండ జిల్లా సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శిగా అంతటి సధానందం గౌడ్ ని కోశాధికారిగా గంగపురం సాయి శశాంక్ గౌడ్ ని కార్యదర్శిగా బొడిగె విజయ్ కుమార్ గౌడ్ ని ఉపాధ్యక్షురాలుగా సముద్రాల మమత గౌడ్ ని ఉపాధ్యక్షులు గా అనంతుల నర్సింహా గౌడ్ ని ప్రచార కార్యదర్శిగా కొయగూర హేమలత గౌడ్ ని సంయుక్త కార్యదర్శులుగా మరియు దేవల్లమ్మ నగరం నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాకు ఒరగంటి ధనరాజ్ జిల్లా అధ్యక్షుడుగా బింగి భాగ్య లక్ష్మీ గౌడ్ ఉపాధ్యక్షురాలు గా మరియు కోయెగూర సత్య శ్రీ గౌడ్ ని కోశాధికారికగా నియమించడం జరిగింది.




## ప్రభుత్వం రోస్టర్ పాయింట్ పై పునరాలోచన చేయాలి

మాలలు ఓట్లు వేసి గెలిపిస్తే ఇదేనా బహుమానం మాల సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్ ప్రజా గొంతుక న్యూస్, (జులై 17)సూర్యాపేట: మాలలకు రోస్టర్ పాయింట్ సంఖ్య ను ఏడు కు మార్చాలని మాలలు ఓట్లు వేసి గెలిపిస్తే ఇదేనా ఇచ్చే బహుమానం అని మాల సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సుమారు రాష్ట్రంలో సుమారు 36 లక్షలు ఉన్న మాలల సామాజిక వర్గానికి రోస్టర్ పాయింట్ 22 కేటాయించడం విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ లు దక్కకుండా చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్ పాయింట్ 22 ను మాల సంఘాల జేఏసీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో మా పాత్ర కీలకమని అన్నారు. మాలలకు రోస్టర్ పాయింట్లను తగ్గించకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రోస్టర్ పాయింట్ల సాధన కోసం మాల సంఘాల జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మాలల జెఏసి ఛీఫ్ కోఆర్డినేటర్ తాళ్లపల్లి రవి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బేర బాలకిషన్, రాష్ట్ర మాల జెఏసి మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు చేపూరి నరసింహ, జిల్లా చైర్మన్ వీర్జాల వేణు, ముడుసు జాకబ్ ప్రతాప్, ఓయూ జేఏసీ అధ్యక్షులు నామా సైదులు, జిల్లా కార్యదర్శి కట్టా మురళి, రాహుల్, బోయిల అఖిల్, పిట్టల భాగ్యమ్మ, నామ నాగయ్య, నామ వేణు, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## శానగొండ గ్రామంలో పర్యటించిన సెంట్రల్ టీం...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలములోని శానగొండ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సెంట్రల్ టీం గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా సెంట్రల్ టీం సభ్యులను మండల ఎంపీడీవో జి,తిరుపతి, పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతించారు. సెంట్రల్ టీమ్ సభ్యులు యం. పి. డి. ఓ తో కలిసి గ్రామములో పర్యటన చేసి సెగ్రిగేషన్ షెడ్డు, గ్రామ పంచాయతీ భవనం, స్కూల్, అంగన్ వాడి కేంద్రములు, పల్లె దావఖానా, సోక్ పిట్, మ్యాజిక్ సోక్ పిట్, మరియు ప్రతి ఇంటిలో మరుగుదొడ్లు వాడకములో ఉన్నదా లేడా గ్రామములో సానిటేషన్ సక్రమముగా నిర్వహించుచున్నారా లేదా అని సెంట్రల్ టీం సందర్శించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమములో జి తిరుపతి, యం. పి. డి. ఓ , యం.డి షబ్బీర్ పాష, యం. పి. ఓ , సెంట్రల్ టీమ్ సభ్యులు కె జయంత్, రాఘవులు, రేణుక, రాంచంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 18 జులై 2025

# ఆక్రమిత అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోండి

ప్రజా గొంతుక శంశిగూడ శంశీగూడలో స్థలాన్ని కబ్జాచేసి అక్రమ నిర్మాణం చేపడుతున్న మహిళ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య బంధువు అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నదని నిర్మాణం చేపడుతున్నట్లు స్థలం తమదని బాధితులు మీడియా ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు.గురువారం ఎల్లమ్మబండలో బాధితుడైన స్థల యజమాని ఖాజా షుజాఉద్దీన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ కుటుంబానికి చెందిన స్థలంలో మహిళ స్థలాన్ని ఆక్రమించి ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నదని తెలిపారు.ఆమెకు చెందిన నిర్మాణం అనుమతులు ఆమె స్థల పత్రాలు అన్ని కూడా శంషిగూడ ఉన్న ఆమె చేపడుతున్న నిర్మాణం పై సంబధిత అధికారులకి కలిసి ఫిర్యాదు చేసినా అధికారులు ఎవరూ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదని ఆరోపించారు. తాను మాజీ ముఖ్యమంత్రి దివంతగత నేత రోశయ్య కుటుంబ సభ్యురాలినని తమను అధికారులను బెదిరింపులకు గురి చేస్తుందని అన్నారు. చేపడుతున్న నిర్మాణం పై అనుమతులలో ఆమె స్థల సంబధిత పత్రాలలో వారికి చెందిన స్థలం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తున్న ఆమె మాత్రం తమ స్థలంలో నిర్మాణం చేస్తున్నదనిచూపెడుతున్న పత్రాలలో ఆమె స్థలం సరిహద్దు తూర్పు భాగంలో సర్వే నంబర్ చూపిస్తుండగా రెవెన్యూ రికార్డ్స్ లలో సరిహద్దులు పడమర, ఉన్న కూడా అధికారులు గుర్తించటం లేదనిఆమె పై ఆమె నిర్మిస్తున్న భవనం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.చేపడుతున్న నిర్మాణం సైతం అక్రమ నిర్మాణం అని ఆమె తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న జి.హెచ్.యం.సి అధికారులకు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపించారు.

# బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో జరిగిన ఆషాడమాసం అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల కష్టాలను తలచుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ,ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చలేదు. ప్రజల్ని మోసం చేయడం కొనసాగిస్తోంది. మరోవైపు వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షం కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని" వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మిని గిరేష్, మున్నా మామ, వంగేటి అశ్విన్ రెడ్డి, అరవింద్ గౌడ్, హరి గౌడ్, మోర కృష్ణ మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి నలుమూలల నుంచి తరలివచ్చిన తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలి




-రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పైళ్ల మల్లారెడ్డి

వలిగొండ జులై 17 ప్రజా గొంతుక ప్రతినిధి. :ఉపాధి హామీ కూలి పనులను వ్యవసాయానికి అనుబంధం చేస్తే కూలీలకు సంవత్సరకాలం పని దొరుకుతుందని రైతుహక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పైళ్ల మల్లారెడ్డి అన్నారు.2004 ఐదు సంవత్సరంలో దేశంలో కరువు సంభవిస్తే ఆకలితో అలమటిస్తున్న పేదలకు తినడానికి తిండైనా పెట్టు-సరైన పని అయినా చూపు అనే నినాదంతో కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఈనాటి మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీ పని పథకం అని చెప్పవచ్చు. ఈ పథకం 2006లో ఫిబ్రవరి రెండవ తేదీన అనంతపురం జిల్లాలో ప్రారంభమైన ఉపాధి హామీ పథకం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది. అయినా కూడా పేదవానికి సంవత్సర కాలంలో మూడు నెలలు కూడా పనిని కల్పించలేదు. అందువల్ల పేదవాని జీవితం అరకొర బ్రతుకు గడుపుతున్నారు. అందువలన అట్టి కూలీలను వ్యవసాయ పనులకు అనుసంధానం చేసినట్లయితే సంవత్సరకాలం అంతా కూడా పని దొరుకుతుందని ఆయన అన్నారు. ఈ విధంగా అమలుపరిచినట్లయితే ఇటు రైతుకు లాభం చేకూరుతుంది అటు పేదవానికి పని దొరుకుతుందని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు పూర్తి స్థాయి పని కల్పించి తగిన వేతనాలు కూడా ఇవ్వాలని ఆయన కోరారు. అంతే కాక నాలుగు నెలల పెండింగ్ వేతనాలు కూడా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థుల హజరు పక్కాగా నమోదు చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

భవిత సెంటర్లలో అభివృద్ధి పనులు ప్రారంభించాలి





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థుల హజరు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పని తీరు పై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.భవిత కేంద్రాల అభివృద్ధి, టీచర్స్, విద్యార్థుల ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో హాజరు నమోదు, సుల్తానాబాద్ మండలంలో పైలట్ గా చేపట్టిన మిడ్ డే మిల్స్ యాప్ తదితర అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను మనం తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ (ఫేస్ రిక్నాగిషన్ సిస్టం) ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో 68 శాతం వరకే విద్యార్థుల హాజరు ఉండటం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రెగ్యులర్ గా పాఠశాలలకు పిల్లలు వచ్చేలా ప్రోత్సహించాలని , గైర్హాజరైన విద్యార్థులను ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ లు వారి మండలంలో 5 పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఆన్ లైన్ లో వివరాలు సరిగ్గా నమోదు చేస్తున్నారా పరిశీలించి రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మిడ్ డే మీల్స్ వివరాలను యాప్ లో అప్ డేట్ చేసి, ఆ యాప్ వివరాల ప్రకారం పేమెంట్ చేసేందుకు బిల్లులు సమర్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో రాబోయే ఐదు సంవత్సరాలలో ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం లేకుండా మౌలిక వసతుల కల్పన చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను స్థానిక ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 18వ వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ను కలిసి కాలనీ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.వార్డు వార్డు నందు నిత్యము ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మంచినీటి సరఫరా లేదు,నల్ల నీరు రావడం లేదు,వీధులలో కుక్కల బాధ అధికంగా ఉన్నది. కుక్కల బాధ వలన రాత్రి వేళల్లో పనులు ముగించుకొని వచ్చే కాలనీ వాసులు వీధులలో తిరగలేక పోతున్నామని వీటిని పరిష్కరించాలని పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు కోతుల బాధ అధికంగా ఉన్నది ఇంటిలోనికి ప్రవేశించి ఆహార పదార్థములు ఎత్తికేలుతున్నాయి. కాలనీలోని జనాల పైకి వచ్చి కరవడం చేస్తున్నాయి. పై విషయములు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు కాలనీవాసులు తమ గోడును విన్నవించుకున్నారు. కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో లింగాచారి గుర్రం వెంకటేశం భీముడి మోహన్ రెడ్డి పిడకంటి పద్మ కె భాస్కర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం2025-26 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూలై 26 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని , వీటిలో 3 సీట్లు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయబడ్డాయని తెలిపారు.మూడవ తరగతిలో ఎరుకుల బాలురకు ఒకటి, ఐదవ తరగతిలో గోండు నాయక్ బాలురకు ఒక సీట్ పెండింగ్ ఉందని వీటికోసం ప్రస్తుతం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 26 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# 22 న భువనగిరిలో మహా గర్జన



వికలాంగుల హక్కుల పోరాటం ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వికలాంగులు వృద్ధులు వితంతువులు కల్లు గీత కార్మికులు నేత కార్మికులు మరియు ఇతర రకాల పెన్షన్ దారుల సమావేశానికి 4000 నుండి 6 వేలకు 2000 నుండి 4 వేలకు చేయూత పెన్షన్ ద్వారా అందించాలనే ఉద్దేశంతో శ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారు పోరాటం ద్వారా పెన్షన్ పెంచాలని సహృదయంతో ఈనెల 22వ తారీకు యాదాద్రి భువనగిరి జిల్లాలో తలపెట్టిన మహా గర్జన కొరకు ఈరోజు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి అధ్యక్షతన బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మరియు ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ దేవేందర్ మాదిగ బోయ లింగస్వామి మాదిగ మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్రె శంకర ఎర్ర వీరయ్య ఎమ్మార్పీఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ చీమకల్లా శ్రీనివాస్ మాదిగ గడ్డం ప్రభాకర్ సాయి రెడ్డి రామిరెడ్డి మారగోని అంజయ్య బొబ్బిలి అలివేల జాల లింగస్వామి రత్నం అనిల్ కుమార్ బొమ్మ పెంటయ్య ఎర్ర గౌతం దేవలమ్మ నాగారం గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తాలసింగారం గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొని ఈ సమావేశం విజయవంతం చేయడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా రెవ. తలకుప్పల సుధాకర్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ గడ్డం డేవిడ్ రాజు హుజూర్నగర్ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. మీసా దేవసహాయంప్రజా గొంతుక న్యూస్,సూర్యా పేట: హుజూర్నగర్ పట్టణ కేంద్రం తన నివాసంలో హుజూర్నగర్ పాస్టర్స్ పెలోషిప్ చైర్మన్ రెవ. తలకప్పల సుధాకర్ జన్మదినం సందర్భంగా పలువురు పాస్టర్స్ కేక్ కట్ చేసి, శాలువా, పూల బొకే తో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెవ. గడ్డం డేవిడ్ రాజు, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు రెవ. మీసా దేవసహాయం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సామాజిక సేవా రంగంలో వర్గ, వర్ణ బేధం, కుల, మతం బేధం లేకుండా అందరిని కలుపుకొని పోయే గొప్ప మనసున్నా వ్యక్తి అనీ,నిగర్వి నిడారంబరుడు మృదుస్వభావి మంచి మనసున్న మహారాజు క్రైస్తవ సేవలో ముందుండి నడిపించే గొప్ప మనసున్నా దైవజనులు అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో హుజూర్నగర్ మండల ప్రధాన కార్యదర్శి పాస్టర్ పాతకోటి జాషువా, రెవ.పాతకోటి దేవదానం హుజూర్నగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి, పాస్టర్ రెవ. ఉటుకూరి రాజు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అటవీ భూముల్లో నూతన ఆక్రమణలకు ఆస్కారం లేదు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి అటవీ శాఖ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని , చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా నూతనంగా అటవీ ఆక్రమణలకు తావు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. అటవీ భూములు, పట్టా భూములకు పక్కాగా డిమార్కింగ్ చేయాలని అన్నారు. మండలంలో తహసిల్దార్ తో అటవీ అధికారులు భూముల రికన్సిలేషన్ చేయాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూములలో సాగు చేసుకునే వారి ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. అటవీ ప్రాంతంలో చిన్న చిన్న అభివృద్ధి పనులకు అవసరమైన మరమ్మత్తు పనులకు అనుమతులు సకాలంలో జారీ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్ , జిల్లా అటివిశాఖ అధికారి శివయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికి ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరిప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బండ నాగారం,గ్రామంలోపోలోజు శశిరేఖ మంజూరైనఇందిరమ్మ ఇల్లు , కు ముగ్గు పోసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములుపాల్గొని మాట్లాడుతూ. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పేద వాడి అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా ప్రజలకు ఆరు గ్యారంటీలు అమలు చేశామని, సన్న బియ్యం ఉచిత బస్సు , రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, త్వరలోనే మరికొన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ భరత్ కుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీధర్ రెడ్డి, జంగిలి స్వామి, మాజీ ఉపసర్పంచ్ బత్తిని రాజలింగం, ఇజ్జగిరి నరేష్, బాల్ లింగం, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిది న్యూస్/జనగామ రూరల్:స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని ఓబుల్ కేశపురం,పెద్దరాంచర్ల గ్రామాలలో క్లస్టర్ ఇన్చార్జిలు మహమ్మద్ గులాం,ఇర్రి రమణారెడ్డి,మహమ్మద్ యాకుబ్ పాషా,మహమ్మద్ రిజ్వాన్ మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని వారి యొక్క సమస్యలు అభిప్రాయాలు వెలిబుచ్చారు.అనంతరం క్లస్టర్ ఇన్చార్జిలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల,గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# సీఐ గారికి శాలువాతో సత్కారం ...

ప్రజా గొంతుక న్యూస్/బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్...బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా సీఐ గా బాధ్యతలు తీసుకున్న సతీష్ కుమార్ గారి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి,1వ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్,క్రాంతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీధర్,నరేష్,రాజా సూర,హరిబాబు,అఖిల్,సాగర్ రెడ్డి,ఆకాష్ రెడ్డి ,కిషోర్ తదితరులు సిఐ గారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.

# గుడుంబా స్వాధీనం చేసుకున్న ఎస్సై కృష్ణ సాగర్.



గొల్లపెల్లి 17 జులై ప్రజా గొంతుక (గాజుల ప్రభాకర్) జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామంనికి చెందిన పొన్నం రాధా గుడుంబా అమ్ముతున్నారన్న సమాచారంతో పోలీసులు తనిఖీ చేశారు. వారి వద్ద నుండి సుమారు 6 లీటర్లు గుడుంబా స్వాధీనం చేసుకొని,వారి పై కేసు నమోదు చేశామని తెలిపారు. గుడుంబా రహిత మండలంగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి హెచ్చరించారు.

# వరదనీటి కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 18 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషినగర్ కాలనీలోని నారాయణ కాలేజ్ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ లోని సాయి సుకదం అపార్ట్మెంట్ వరకు రూ. 45లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణం పనులను జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారులు,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని , వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండ , వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకరావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏఈ సంతోష్ వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, నాయకులు అక్బర్ ఖాన్, ఎండి ఇబ్రహీం,నరేందర్ బల్లా, యూసఫ్, సందీప్ రెడ్డి, మహ్మద్ ఖాజా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు ఘన సన్మానించిన లయన్స్ క్లబ్




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఅంతర్జాతీయ నేర న్యాయ దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, ప్రభుత్వ న్యాయవాది దూడం ఆంజనేయులు లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే న్యాయవాదులు ధర్మాన్ని రక్షిస్తూ, అధర్మాన్ని శిక్షిస్తూ సమాజ న్యాయం కొరకు నిరంతరం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా భార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. మా న్యాయ సేవలను గుర్తించి మమ్మల్ని సన్మానించినందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ.. సమాజానికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారుఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, న్యాయవాదులు మేకల తిరుపతిరెడ్డి, దూడం ఆంజనేయులు, పాఠశాల బాధ్యులు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి కల్యాణ మహోత్సవం



శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 18 (ప్రజాగొంతుక) : హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో వైభవంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్ ,ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, మల్లేష్ గౌడ్, సంజయ్ గౌడ్,శ్రీనివాస్ కేశవ్, గోపాల్, అశోక్ తేజ,మహేష్,యాదగిరి భక్తులు తదితరులు పాల్గొన్నారు..


# ఇద్దరికీ చూపును ప్రసాదించిన గాండ్ల సత్యం కు కృతజ్ఞతలు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని గాండ్ల సత్యం (53) ప్రమాదవశాత్తు మొన్న మరణించగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్రదానం పై అవగాహన కల్పించడంతో, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో, ఎల్విపి టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, తండ్రి పోశాలు, కుమారుడు రాజు, కూతురు లావణ్య రవళి లకు , సహకరించిన గాండ్ల కుమారస్వామి (ఎం.కె) బోడకుంటి శంకరయ్య, బోడకుంటి చిన్నస్వామి లకు ఓదెల, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ , ఓదెల ప్రతినిధులు మేర్గు. సారంగం,క్యాతం మల్లేశం మండల అధ్యక్షులు కోంద్ర.వేణు క్యాతం వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

# పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలి...





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పోట్యాల గ్రామంలోని ఎంపిపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గోలివాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ను కలెక్టర్ పరిశీలించారు.మద్దిరాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అంతర్గాం ఎంపిడిఓ వేణుమాధవ్, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, డీఈ హౌసింగ్ దస్తగిరి, డీఈ పంచాయతీ రాజ్ అప్పల్ నాయుడు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 18 జులై 2025

# ఇందిరమ్మ ఇండ్లు తెచ్చిన సంతోషం...

## చిన్న రామ చర్ల లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని చిన్నరంచర్ల గ్రామంలోఎన్నో ఏండ్లుగా నిరుపేదలు ఎదురుచూస్తు, వారి సొంత ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చబోతుందని ఈ సందర్భంగా చిన్నరామచర్ల గ్రామాలలో నిరుపేద లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కళ్లెం రమేష్ , కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక ప్రభుత్వమని అన్నారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లు తామే ఇప్పించామని సంబరాలను నిర్వహించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోవు స్థానిక సంస్థల్ల ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని దిమా వ్యక్త పరిచారు. కార్యక్రమంలో పిన్నింటి బాపురెడ్డి, నూనె ముంతల, కాసాల కర్ణాకర్, కొత్త కావ్య, బాపురెడ్డి, జోగి రెడ్డి, పద్మ కరుణాకర్ రెడ్డి, బాలయ్య, గాదెపాక అనిల్ ముని, కాసాల కనకచారి, మంగ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.





# నీళ్ల కోసం ఇక పోరాటమే...

### చెరువులు ,కుంటలు నింపకపోతే ధర్నాలు చేస్తాం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో ఉన్న అన్ని చెరువులు ,కుంటలు నాలుగు రోజులలో నింపకపోతే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ మండల శ్రేణుల ఆధ్వర్యంలో రైతుల ప్రక్షాన ధర్నాలు చేస్తామని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులపై కక్షతో నీళ్లను విడుదల చేయక ఇబ్బందులకు గురి చేస్తుందని, గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చెరువులు ,కుంటలు నిండి వ్యవసాయం సస్యశ్యామలంగా ఉందని, ఈ ప్రభుత్వంలో వర్షాలు లేక చెరువులు నింపక నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. ఈ కరువుకు రైతులు మళ్లీ వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, నాలుగు రోజులలో చెరువులు కుంటలు నింపకపోతే రోడ్డుపై ధర్నా లు చేస్తామని హెచ్చరించారు.

# ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం...

### బిఆర్ఎస్ పార్టీకి ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి సంబంధం లేదు

### కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ మసూద్



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంఅని,బిఆర్ఎస్ పార్టీకి ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి సంబంధం లేదు అని మాజీ ఎంపీటీసీ ఎండి మసూద్ అన్నారు. పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషితో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను ఏం. యల్. ఏ ఇచ్చిందని చెప్పుకోవడం విడ్డూరమని గడిచిన పది సంవత్సరాలలో ఒక్కడబల్ బెడ్ రూమ్ ఇప్పించలేదని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లను మేమే ఇచ్చినామని చెప్పుకుంటూ కేసిఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం విడ్డూరం అన్నారు. నిజంగా బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేయాల్సి వస్తే పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని హితవు పలికారు.